# పంపకం



తాడేపల్లి భాగ్యలక్ష్మీ మాధవ్

ఆయాసపడుతూ ట్రైను ఎక్కింది శారదమ్మ. ఆమె లగేజి అంతా లోపల పెట్టి, తల్లి పక్కనే కూర్చుండిపోయాడు శేఖరం.

అతన్నే చూస్తూ మౌనంగా ఉండిపోయింది శారదమ్మ. "అమ్మా... వెళ్ళగానే ఉత్తరం వ్రాయి. అన్నయ్యకి టెలిగ్రాం ఇచ్చాను. స్టేషన్‌కి వస్తాడు. భయపడకు. అసలు నేనే వచ్చేవాడిని. నీకు తెలుసుగా మా ఆఫీసరు చండశాసనుడని. పైగా రాధ ఒక్కత్తీ పిల్లల్తో సర్దుకోలేదు. లేకపోతే...."

అతని మాట పూర్తికాకుండానే అంది శారదమ్మ. "పర్వాలేదులేరా! ఇప్పుడేమయిందీ... ఇక్కడ కూర్చుని అక్కడ దిగటం. ఇందులో భయమేముంది? స్టేషన్‌కి అన్నయ్య రానే వస్తాడు. పైగా నాకిదేమైనా కొత్తా? అమ్మాయి జాగ్రత్త. పిల్లలూ, అదీ ఒంటరిగా వుంటారు. ఆఫీసునుంచి త్వరగా వచ్చేయి."

"అలాగే నీ ఆరోగ్యం జాగ్రత్త మాత్రలు కొందామనుకున్నాను. అంతా హడావుడి అయిపోయింది. వెళ్ళగానే ముందు కంటి డాక్టర్‌కి చూపించుకో. ఇప్పటికే ఆలస్యమయిపోయింది.



**ఎందుకు?**

"నేను అభిషేక్‌కి ఆంక్షలు పెట్టదలచుకోలేదు. వాడు పెద్దవాడయ్యాడు. వాడికి మంచేదో చెడేదో తెలుసు. ఎప్పుడు వాడు తనకు కాబోయే భార్యని పరిచయం చేసినా నాకేం అభ్యంతరం లేదు. మా ఆశీస్సులుంటాయి" అని చెప్పాడు అమితాబ్.

(అటువంటప్పుడు ఈ ఎడముఖం పెడముఖం ఎందుకో?)

ఆపరేషన్ ఎప్పుడు చేస్తారో రాయమను అన్నయ్యని".

"సరే... సరే... రైలు కదిలేలట్టుంది... నువ్వు దిగు".

కొడుకుని తొందర చేసింది శారదమ్మ.

శేఖరం దిగి క్రింద కిటికీ దగ్గర నిల్చున్నాడు.

శారదమ్మ అతన్నే చూస్తోంది. ఆమె కళ్ళనిండా నీరూరుతోంది. శేఖరం ముఖం అలుముకు పోయినట్లుగా కనపడుతోంది. పమిట కొంగుతో కళ్ళు తుడుచుకుని తిరిగి కొడుకుని చూసింది.

ట్రైన్ కదిలింది.

"ఉంటానమ్మా! జాగ్రత్త! అన్నయ్యనీ, ఒదిననీ అడిగానని చెప్పు".

కదులుతున్న రైలుని పట్టుకుని నడుస్తూనే చెబుతున్న కొడుకుని చూస్తూ అంది శారదమ్మ.

"ఇంక ఉండు నాయనా.... జాగ్రత్త పిల్లలూ, రాధా ఒంటరిగా వుంటారు. త్వరగా ఇంటికెళ్ళు".

"అలాగే"

నీళ్ళు నిండిన కళ్ళతో కొడుకు కనుమరుగయేదాకా చూస్తుండిపోయింది శారదమ్మ.

"మీ అబ్బాయి కనుమరుగై చాలాసేపయింది మామ్మగారూ, కంట్లో బొగ్గు నలుసులు పడతాయి. తలలోపలకి పెట్టండి..."

తీయగా వినిపించిన గొంతుకి తలలోపలికి పెట్టి పక్కకి చూసింది శారదమ్మ.

"ఏ ఊరు వెడుతున్నారు మామ్మగారూ..."

"హైదరాబాదు తల్లీ... మీరెందాకా? నీ పేరేమిటి?"

"మేమూ హైదరాబాదే వెళుతున్నాం. మా చెల్లి పెళ్ళి. నా పేరు కోమలి".

"అలాగామ్మా! మంచిది తల్లీ... హైదరాబాద్ దాకా కలిసి వెళ్ళవచ్చు...".

ఇద్దరూ లోకాభిరామాయణంలో మునిగి పోయారు.

"మీకెంతమంది పిల్లలు మామ్మగారూ!".

ఉన్నట్లుంటి అడిగింది కోమలి.

"ముగ్గురు తల్లీ! ఆడపిల్లలు లేరు. శేఖరం అదే ఇందాక నన్ను రైలెక్కించినవాడు ఆఖరివాడు. పెద్దవాడు రామం హైదరాబాద్‌లో ఉంటాడు. రెండోవాడి పేరు మధు. విశాఖపట్టణంలో వుంటాడు. శేఖరం విజయవాడలో వుంటాడు. అదే ఇందాక నన్ను రైలెక్కించిన వాడే శేఖరం.

ఈ మాట చెబుతున్నప్పుడు ఆమె కళ్ళు మెరవటం గమనించకపోలేదు కోమలి.

"మళ్ళీ ఎప్పుడు విజయవాడ వస్తారు?"

ఉలిక్కిపడింది శారదమ్మ. ఆనాలోచితంగా అడిగిన తన ప్రశ్న ఆమెనెందుకు కలవరపరిచిందో కోమలి కర్థంకాలేదు. కళ్ళెత్తి కోమలి వంక చూసింది శారదమ్మ.

శారదమ్మ కళ్ళల్లో ఏమో క్రీనీడలు. ఏదో తెలీని కరవరపాటు. అది గమనించినట్లుగా ఆమెనే చూస్తూ కూర్చుంది కోమలి.

"ఏమోనమ్మా! మా పెద్దాడి దగ్గర నాలుగు నెలలుండి. తిరిగి విశాఖపట్నం వెడతాను. తర్వాత తిరిగి నాలుగు నెలలకి ఆఖరివాడి దగ్గరికి... అంటే విజయవాడ వస్తాను. ఇంచుమించు ఎనిమిది నెలలు పడుతుంది. అప్పటికి... అప్పటికి..."


ఆమె ఏదో చెప్పబోయింది. ఇంతలో కాఫీ వచ్చింది. తనొక కప్పు తీసుకుని శారదమ్మకి కూడా ఓ కప్పు ఇచ్చింది ఎంత వద్దన్నా వినకుండా.

నెమ్మదిగా కాఫీ త్రాగిందామె.

హైదరాబాద్‌లో మీ అడ్రస్ చెప్పండి వస్తాను. ఈసారి కుదరకపోయినా మళ్ళీ మూడు నెలలకి వస్తాను. శ్రావణమాసం నోములకి".

కోమలి మాటలకి అడ్రస్ చెప్పింది శారదమ్మ. డైరీలో నోట్ చేసుకుంది కోమలి.

మధ్యాన్నం ఒకటిన్నర అయింది హైదరాబాద్ చేరేసరికి. శారదమ్మ పెద్దకొడుకు రామం స్టేషన్ కొచ్చాడు. కొడుకుని చూడగానే రైల్లోంచే కేకేసింది





## అమృత డైలీ సీరియల్ ప్రారంభం

నంబర్‌వన్, రౌడీ అన్నయ్య, నాయనమ్మ వంటి విజయవంతమైన సిన్మాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత అడుసుమిల్లి శ్రీరామారావు ఛానెల్ ఎ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద 'మా' శాటిలైట్ ఛానెల్ కోసం రూపొందిస్తున్న 'అమృత' డైలీ సీరియల్ షూటింగ్ ఇటీవల హైదరాబాద్ ఫిలింనగర్‌లో ఘనంగా ప్రముఖుల ఆశీర్వచనాలతో మొదలయ్యింది.

సమీర్, భావనలు పాల్గొన్న ముహూర్తం సన్నివేశానికి 'మా' టీవీ ఛైర్మన్ శ్రీ పి. మురళీకృష్ణంరాజు పూజాకార్యక్రమాలు నిర్వహించగా, 'మా' టీవీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. జానకీరామరాజు కెమెరా స్విచాన్ చేశారు. 'మా' టీవీ ప్రోగ్రామింగ్ డైరెక్టర్ శ్రీ కె. సత్యమూర్తి మొదటి షాట్ డైరెక్ట్ చేశారు.

ప్రముఖ హీరో శ్రీకాంత్, నటుడు శివాజీరాజ్, ఐ.ఎ.ఎస్ అధికారి కె. రాజేశ్వరరావు, సంగీత దర్శకులు శ్రీనివాస చక్రవర్తి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి దర్శకనిర్మాతలకు శుభాకాంక్షలందచేశారు.

ఛానెల్ ఎ ప్రొడక్షన్ బ్యానర్ మీద విస్తృతంగా టీవీ సీరియల్స్ అన్ని భాషల్లోనూ నిర్మిస్తామని నిర్మాత అడుసుమిల్లి శ్రీరామారావు చెప్పారు. సస్పెన్స్ మిళితమైన విచిత్రమైన ఫ్యామిలీ డ్రామా ఇది అన్నారు రచయిత ఆదెళ్ళ శివకుమార్.

భావన, సమీర్, వల్లభనేని జనార్థన్, కోటశంకర్రావు, పావలా శ్యామల, రత్నాసాగర్, కమల్, జెన్నీ, రాంజగన్, శ్రీగౌరి, దుర్గబాబు, రఘుబాబు, నాగమణి, మంచాల, రాధాదేవి, దీప్తి తదితరులు నటిస్తున్న ఈ మెగా డైలీ సీరియల్‌కు కథ, టెలిప్లే, సంభాషణలు: ఆదెళ్ళ శివకుమార్, కల్లూరి శైలబాల, డ్యాన్స్:ప్రేమ, మ్యూజిక్: నరిరాజ్, కెమేరా: వేగి సురేష్‌బాబు, దర్శకత్వం: సముద్రం శ్రీనివాస్.

శారదమ్మ.

తల్లి వున్న కంపార్టుమెంటులోకి వచ్చాడు రామం. తల్లి యోగక్షేమాలడిగి తెలుసుకున్నాడు. కొడుకులకి తల్లి మీదున్న ప్రేమకీ, శ్రద్ధకీ కోమలికి ముచ్చటేసింది.

"వీడేనమ్మా! మా పెద్దాడు రామం. ఈ అమ్మాయి బెజవాడ నుంచీ నాకెంతో సాయంగా వుందిరా. అసలు ప్రయాణబడలికే తెలీలేదు".

"అలాగామ్మా! చాలా థ్యాక్సండీ మా తమ్ముడు టెలిగ్రాం ఇచ్చాడు. అప్పటినుంచీ నాకు చాలా కంగారుగా వుంది. అమ్మ ఎలా వస్తుందోనని. మీ దయ వల్ల ఆమె క్షేమంగా చేరింది. కృతజ్ఞతగా అన్నాడు".

"దాందేముందండీ... ఒకే కంపార్టుమెంటులో వున్నాం. ఒకరికొకరు తోడు అంతే... మీరు చాలా అదృష్టవంతులు మామ్మగారూ! ముత్యాల్లాంటి ముగ్గురు కొడుకులు".

ప్రశంసగా అంది కోమలి.

ఎందుకో మామ్మగారి ముఖం కొంచెం పాలిపోయింది.

"అవునమ్మా! పూజకొద్దీ పురుషుడూ, దానం కొద్దీ బిడ్డలు అన్నారు పెద్దలు..." అంతే.

"ఇంక ఉంటామండీ..." తల్లి సూట్‌కేసూ, సంచీ చేత్తో పట్టుకుని అన్నాడు రామం.

"ఎప్పుడైనా వీలయితే మా ఇంటికి రండి... అడ్రసు..."

"మీ అమ్మగారిచ్చారు లెండి. వీలయితే తప్పకుండా వస్తాను".

"ఉంటాను తల్లీ!"

కోమలికి చెప్పి కొడుకుని అనుసరించింది శారదమ్మ.

* * *

"చూడు మధూ! అమ్మని డాక్టరుకి చూపించాను. ఆమె మానసికంగా చాలా దెబ్బతిన్నదనీ, పైగా రక్తపోటు కూడా చాలా ఎక్కువగా వుందనీ చెప్పారు. ఈ ఆఫీసు గొడవల్లో పడి నాకు కుదరలేదు. ఇదిగో మందుల ప్రిస్కిప్షన్ నేను కొందామంటే వీలు పడలేదు. వెళ్ళగానే కొను. అశ్రద్ధ చేయకు..."

తమ్ముడిని హెచ్చరించి తమ్ముడితోపాటు రైలెక్కించాడు రామం. రైలు కదిలింది. తేలికగా నిట్టూర్చాడు రామం.

* * *

"మధూ..."

ఆఫీసుకెళ్ళబోతున్న మధు తల్లి పిలుపుకి వెనక్కి తిరిగి చూశాడు.

"మందులు అయిపోయాయిరా. మళ్ళీ..."

"సాయంత్రం తెస్తానమ్మా!"

ఆమెకింకోమాటకవకాశం ఇయ్యకుండా వెళ్ళిపోయాడతను.

ఆమెకేం అర్థం అవటం లేదు. ఏం చెయ్యాలో తోచటం లేదు. డాక్టర్ త్వరగా కంటికి ఆపరేషన్ చేయించుకోమని పెద్దాడి దగ్గర ఉన్నప్పుడు చెప్పాడు. అప్పుడే నాలుగు నెలలయిపోయింది. రామం చేయిస్తానంటూనే అశ్రద్ధ చేశాడు. పాపం! వాడు మాత్రం ఏ చేస్తాడు? పొద్దస్తమానం ఆఫీసుల్లోనే ఉంటున్నాడయ్యే... పోనీ రెండోవాడు చేయిస్తాడనుకుంటే వాడూ ఏం మాట్లాడటం లేదు. కన్ను బొత్తిగా కనిపించటమే లేదు. భారంగా నిట్టూర్చింది శారదమ్మ.

"అమ్మా... అమ్మా..."

గట్టిగా పిలుస్తూ వచ్చాడు మధు.

ఏమిట్రా... ఆ హడావుడి...."

"నువ్వు త్వరగా బయిలుదేరు... రేపు నేనే దింపుదామనుకున్నాను. కానీ అనుకోకుండా నాకు క్యాంపు కెళ్ళాల్సి వచ్చింది. అక్కడికెళ్ళాక అన్నీ శేఖర్ చూసుకుంటాడు. నిన్ను తీసుకెళ్ళడానికి స్టేషన్ కొస్తానని చెప్పాడు. నేనే టెలిగ్రాం ఇచ్చాను. నే వెడితే నిన్ను రైలెక్కించే వాళ్ళెవరూ లేరు. అందుకే...."

"అయితే మరి నా కన్ను ఆపరేషన్...."

"అబ్బ! అమ్మా! నువ్వన్నీ చూస్తూనే వున్నావు కదా... నాకు నిముషం తీరికలేదు. మీ కోడలికి అసలు కుదరదు. అన్నయ్య దగ్గర చేయించుకోమంటే నువ్వేమో నా ప్రాణం తీస్తున్నావు. నేను శేఖర్‌కి చెబుతాలే..."

"ఏమని?"

"అదే ఆపరేషనూ... మందులూ...."



## కొత్త పాట

ఎంతోమందిని ప్రేమించానని పెళ్ళి చేసుకుంటానని ఆశపెట్టిన సోనునిగమ్ ఎట్టకేలకు 'మధురిమ'ను ముంబాయిలో కాకుండా కోల్‌కతాలో నాల్బన్ బోటింగ్ కాంప్లెక్సులో గత నెల పదిహేనో తారీఖున పెళ్ళి చేసుకున్నాడు. ఎంత రహస్యంగా పెళ్ళి చేసుకుందామన్నా సందీప్ చౌతా, శ్రీవాత్సవ, బాబుల్ సుప్రియలు హాజరయి ఆశ్చర్యపరిచారు. (సోను ఇక ముందు ఎలాంటి పాట పాడతాడో!)

శారదమ్మ కళ్ళు ఎర్రగా చింతనిప్పుల్లా మారిపోయాయి.

"అంటే నా కన్ను ఆపరేషన్ చేయించమని నీ తమ్ముడికి నువ్వు రికమెండ్ చేస్తావా? మందులు కొనమంటే అక్కడికెళ్ళాక చూసుకోవాలా... అంటే నీకేం బాధ్యత లేదా? నీకూ నీ పెళ్ళానికీ తీరుబడి లేదా... అవును నేనిప్పుడింత అర్జంటుగా విజయవాడెందుకు వెళ్ళాలి?"

"అదీ... అదీ... రేపటితో నాలుగు నెలలూ అయిపోతాయిగదా అందుకు...".

"ఓహో... అదా... అయితే నా గడువు తీరిందన్న మాట. అందుకా నీ తమ్ముడికి టెలిగ్రాం ఇచ్చావు. నేను నా కొడుకు దగ్గరవున్నాననుకున్నాను గానీ... గడువు తీరిపోయిందని నాకు గుర్తులేదు. అందుకే నిన్ను ఆపరేషన్ చేయించమని అడిగాను... నన్ను క్షమించు."

"అమ్మా!"

"అవున్నా అమ్మనే. అది మాత్రం గుర్తుందిగా చాలు. ఆ మాత్రం గుర్తుంచుకోండి. రేపు నేను గడువు తీరకముందు చచ్చిపోతే పెద్దాడే చెయ్యాలనీ, అదే మీ బాధ్యతనీ నన్ను అక్కడికి పంపనక్కర్లేదు. నా ఈ శరీరాన్ని ఏ మున్సిపాలిటీకో అప్ప చెప్పండి చాలు..."

"అదేమిటమ్మా... ఇప్పుడు నేనేమన్నానని..."

"అబ్బే నువ్వేమనలేదురా. నీ డ్యూటీ నువ్వు చేశావు. చాలా సంతోషం. పద మళ్ళీ రైలు దొరక్కపోతే రేపు నేను ఇక్కడే ఉండాల్సి వస్తుంది. అప్పుడు నువ్వు పెట్టే భోజనం తినలేను పద...".

సిగ్గుతో తల వంచుకున్నాడు మధు. మెత్తని చెప్పు చెంపకి తగిలినట్లుగా ఉంది. ఇక అక్కడ నిలువ లేక బయటకెళ్ళిపోయాడు మధు.

విరక్తిగా నవ్వుకుంది శారదమ్మ.

* * *

"ఇవిగో నీ మాత్రలు జాగ్రత్తగా వేసుకో... ఇవి బి.పి టాబ్లెట్లు. రోజుకొకటి. ఇవి నిద్రకి. నీకు నిద్ర పట్టడం లేదన్నావుగా. పొద్దున అన్నం తిన్నాకొకటి. రాత్రి పడుకునే ముందొకటి. నీ కొడలికిస్తే పిల్లల గోలలో ఒకదానికొకటి ఇస్తుంది. అందుకే నీకిస్తున్నాను. జాగ్రత్తగా వేసుకోమ్మా".

"మరి నా కంటి ఆపరేషన్..."

"నువ్వే చూస్తున్నావుగా. దానికి నెలతప్పిన దగ్గర నుంచీ ఒకటే మందులు. పిల్లల స్కూలు ఫీజులూ, పుస్తకాలూ... కొంచెం గుక్క తిప్పుకున్నాక చేయిస్తాను. ఎంత కాదన్నా నాలుగు వేలవుతాయి. మళ్ళీ పురుడూ... ఖర్చులూ... ఏమిటో అంతా అయోమయంగా ఉంది. ఈ మాత్రలూ, మందులూ కూడా తెలిసిన షాపులో అప్పు చేశాను. అయినా మధు దగ్గరున్నప్పుడు చేయించుకుంటే పోయేదిగా... వాడికి చిన్న సంసారం. ఖర్చు తక్కువ."

ఇంక రామం మాటలు చెవికెక్కటం లేదు శారదమ్మకి. అవాక్కయి అలాగే గోడకంటుకు పోయింది. రామం వెళ్ళింది కూడా గమనించకుండా.

ఆమె మనసంతా భర్త సాన్నిధ్యంలోని గతాన్ని నెమరవేసుకుంటోంది. దానిలో వున్న సంతృప్తి ఆమెకొక్కదానికే తెలుసు.

* * *

"రామం!


నీకిలా ఉత్తరం వ్రాయవలసి వస్తుందనీ, నేనింత నరకయాతన పడతాననీ నాకు తెలియదు. కానీ నా మనసులో బాధ నీకు తప్పకుండా తెలియాలి. పెద్దవాడివి. బరువు బాధ్యతలన్నీ నీవే. ఓపిగ్గా చదువు.

మీ నాన్నగారు బతికున్నప్పుడు కష్టం అంటే ఏమిటో నాకు తెలియదు. ఆయన ఆరోగ్యంగా ఉన్నప్పుడెన్నో చెప్పేవారు. ఆస్తి, ఇల్లు మొత్తం నా పేర పెడతాననీ, నా తదనంతరం మీకు చెందాలనీ, కానీ నేనందుకొప్పుకోలేదు. నా రక్తం పంచుకు పుట్టిన మీరు నన్ను నిర్లక్ష్యం చేయరని ఆయనతో దెబ్బలాడాను. అంతేకాదు, ఆస్తి మొత్తం మీ ముగ్గురి పేర రాయించాను.

"శారదా! నీకు తెలీదు. నువ్వొట్టి వెర్రి బాగులదానివి. నేను లేకపోతే నువ్వెలా బ్రతుకుతావో నాకు భయంగా వుంది. నువ్వు చెప్పేది నాకర్థం కావటం లేదు. ఈ రోజుల్లో డబ్బు... డబ్బు... దానిముందే బంధుత్వం నిలబడదు ఒక స్వార్థం తప్ప. కడుపున పుట్టిన బిడ్డలు కూడా మనల్ని లక్ష్య పెట్టరు. నా మాట విని కనీసం ఇల్లన్నా నీ పేర ఉండనీ...".

గయ్యిమని లేచాను ఆయన మీదకి.

నా పిల్లల ఇల్లు నాది కాదా! లేనిపోని అనుమానాలతో మీరే అంటున్నారుగానీ, గోరు ముద్దలు తినిపించిన ఈ అమ్మని వారు మర్చిపోరు. నా బిడ్డలు ముగ్గురూ మూడు రత్నాలు. వారే నాకు లక్షల ఆస్తి. అయినా తీరిగ్గా కూర్చుని ఇలాంటి అశుభం మాటలు ఎందుకు పలుకుతున్నారు? తథాస్తు దేవతలుంటారు. ఇంక



## రాఖీ టాక్!

దియామిర్జాకి ఆవేశంతో పాటు తెలివి ఎక్కువే. ఆమె ప్రియుల గురించి వస్తున్న గాసిప్స్ గురించి అడిగితే "లింకులు పెట్టడానికైనా ఓ అర్థం పర్థం వుండాలి. ఎమ్మీతో నేను చాలా ఫ్రెండ్లీగా వుంటాను. కలిసి మెలిసి తిరుగుతూ ఉంటాను. అయితే ఎపుడయితే లింకులు పెట్టడం ప్రారంభించారో వెంటనే 'ఎమ్మీ'కి రాఖీ కూడా కట్టాను. నా మనసులో ఏదయినా చెడు ఆలోచన వుంటే రాఖీ ఎందుకు కడతాను?" అంది. (ఎమ్మీని డమ్మీ చేయడానికి)

చాలించండి. మీరూ, పిల్లలూ చల్లగా ఉంటే నాకదే పదివేలు. ఇంక మాట్లాడద్దు". ఇలా మీ నాన్నని ఎదిరించాను. అంతే నా మాట కాదనలేక, మొత్తం మీ ముగ్గురి పేర రాశేశారు. ఆస్తిని మీ పేర రాసిన సంవత్సరానికే ఆయన నన్నొదిలి వెళ్ళిపోయారు".

* * *

రామనాథం గారు పోయి అప్పుడే నెల తిరిగింది. పెద్ద కొడుకు రామం అన్నదమ్ములను దగ్గరగా పిలిచి కూర్చోబెట్టుకున్నాడు. తల్లిని కూడా కూర్చోమన్నారు. పుట్టెడు దుఃఖంలో వున్న శారదమ్మకి కొడుకులు ఎందుకు పిల్చారో అర్థం కాలేదు. అయినా వచ్చి కూర్చుంది.

"చూడు మధూ! రేపటితో నా లీవు అయిపోతుంది. మరి అమ్మ సంగతి...."

అతని మాట పూర్తి కానే లేదు మధు-

"అదే ఆలోచిస్తున్నానన్నయ్యా! నాకు ఇంక లీవు లేదు మరి".

"ఏం చేద్దాంరా!" శేఖరాన్ని అడిగాడు రామం.

"నాకేం తెలుసన్నయ్యా. మీరేం చెబితే అదే..." తప్పించుకున్నాడు శేఖరం.

"అమ్మని నేను తీసుకెడతాను. నాలుగునెలలు నా దగ్గరే ఉంటుంది. తర్వాత మధు దగ్గరకి పంపుతాను. ఆ తర్వాత నీ దగ్గరకి...".

అప్పటి దాకా కొడుకుల సంభాషణ వింటున్న శారదమ్మ ఉలిక్కిపడింది ఈ మాటలకి.

"నేనెక్కడికీ రానురా... మీ నాన్న గారు ఒదిలిన ఈ ఇంటినే అంటి పెట్టుకుంటా...".

దుఃఖంతో ఆమె గొంతు పూడుకు పోయింది.

"బలే దానివమ్మా... ఒక్కదాన్నీ ఒదిలి మేమెలా వుంటాం. మాతో పాటే నువ్వూనూ. అదీకాక ఈ ఇల్లు ఇంకెందుకూ? బేరం పెట్టేశాం. అందరం తలో దారి అయ్యాక ఇంటినెవరు చూస్తారు? ఎలాగో మా ముగ్గురి పేరా రాశారుగా. మిగతా డబ్బు లేసుకుని ఎవరికి వారు తలో అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ కొనుక్కుంటే సౌకర్యంగా వుంటుంది. హాయిగా నువ్వు ముగ్గురి దగ్గరా వుండచ్చు".

అనర్గళంగా చెప్పేశాడు రామం.

తెల్లబోయింది శారదమ్మ. తనకి తెలీకుండా, తన ప్రమేయం లేకుండానే ఇల్లు బేరం పెట్టారు. తనని అన్నింటితోపాటు తలొక నాలుగు నెలలూ పంచుకున్నారు. ఈ నిజాన్ని ఆమె సున్నితమైన మనసు ఇముడ్చుకోలేకపోతోంది.

"అయితే అన్నయ్యా! ముందు అమ్మని నీతో తీసుకెడతావన్నమాట. ఈ లోపు నేను అక్కడ వీలుగా వున్న ఇల్లు చూసుకుంటాను. అసలే విజయవాడలో ఇల్లు దొరకటం ఓ యజ్ఞం లాంటిది".

శేఖరం తేలికగా అన్నాడు.

"అద్దె ఇల్లు ఎందుకురా... ఏదో ఒకటి కొనుక్కో. ఎన్నాళ్ళు అద్దె కొంపల్లో వుంటాం. పెద్దరికంగా సలహా ఇచ్చాడు రామం.

"అలాగే అన్నయ్యా..." అపరలక్ష్మణుడిలా సమాధానం చెప్పాడు శేఖరం. శారదమ్మకేం వినిపించటం లేదు.

"నువ్వు ఒట్టి వెర్రిబాగుదానివి శారదా! ఇల్లన్నా నీ పేరు వుండనీ...".

భర్తమాటలూ, ఆయన రూపం ఆమె కళ్ళ ముందే తిరుగుతున్నాయి.

నిర్జీవిలా అలాగే కూర్చుండిపోయింది

* * *

"అలా పంచబడిన నేను, మీరెలా చెబితే అలా విన్నాను. ఏ టైముకి ఏ మాత్ర వేసుకోవాలో, ఏం చెయ్యాలో కూడా మీరే నిర్ణయించి చెప్పేవారు. నన్ను నేను మర్చిపోయిన మరబొమ్మలా తయారు చేశారు. కన్నబిడ్డలను బాధపెట్టలేక, మీరు ఏది చెబితే అదే చేశాను. ఏ కొడుకు దగ్గర గడువెన్నాళ్ళో కూడా తెలీకుండా, మీరు రైలెక్కించినప్పుడెక్కాను. కానీ... కానీ... నాకంటి ఆపరేషన్ మీ అందరికీ సమస్యగా పరిణమించినప్పుడు మీరు మాట్లాడే మాటలు...

అంతే... అప్పుడు నాకర్థం అయ్యింది మీ ముగ్గురికీ నేను భారం అయ్యానని. వీలయినంత త్వరగా తప్పుకోవాలనీ...".

ఎలా... ఎలా... ఎలా...

వెంటనే ఒక ఉపాయం తోచింది. అదే ఆచరించాను. బ్రతికినన్నాళ్ళూ అందరితో మంచి అనిపించుకున్న నేను చావులో వెర్రి పడదలుచుకోలేదు. నా ముగ్గురు కొడుకులు మూడు రత్నాలుగానే మిగిలిపోవాలని, నాలో బాధని నేనే దిగమింగుకున్నాను. కానీ నా బాధ నన్నే దహిస్తోంది. అందుకే నీకీ ఉత్తరం రాస్తున్నాను. భగవంతుడు నాకు ఇద్దరు కొడుకులను ఇచ్చినా, ఆస్తితోపాటు నా రెండు కళ్ళూ పంచుకుని ఆపరేషన్ చేయించేవారు. కాలాన్ని పంచుకున్నట్లుగా నాకు మూడు కళ్ళు లేవు. అందుకే తెగని ఆ పంపకం వల్ల మీకు బాధ కలగకూడదనే ఈ నిర్ణయానికొచ్చాను. కంటిచూపు లేకుండా నేను బతకలేను. బతికి మీకింకా భారం కాలేను. అందుకే... అందుకే... మీరు కొనిచ్చిన నిద్ర మాత్రలు పొదుపుగా వాడుకుంటూ, రోజుకొకటి చొప్పున దాచుకున్నాను. బ్రతుకులోనే కాక చావులో కూడా నేనదృష్టవంతురాల్నని అందరూ చెప్పుకునేటట్లు చేశాను. మీ మీద నింద పడకూడదని, నా బిడ్డలూ-కోడళ్ళు రత్నాలనే చెప్పుకునేటట్లు చేశాను. బాధపడకు. నా జీవితాన్నే గుణపాఠంగా చేసుకుని మీరన్నా నడుచుకుంటారనే ఇది వ్రాస్తున్నాను. వృద్ధాప్యంలో ఒకరికొకరు తోడుగా వుండాల్సిన భార్యాభర్తల్ని పంపకం పేరుతో విడదీయకండి. ఒట్టిపోయిన గోమాతని కసాయివాడి కమ్మినట్లుగా తోడు పోగొట్టుకున్న తల్లిదండ్రులని పంచుకోకండి. మీ కోసం మీరు పుట్టిన దగ్గరనుంచీ తమ చీమూ, నెత్తురూ ధారపోసిన ఆ దేవతలని నిర్లక్ష్యం చేయకండి. ఈనా సందేశాన్ని అర్థం చేసుకో... పెద్ద కొడుకుగా నీ చేతులమీదే పోవాలనే దురాశను చంపుకోలేక ఇన్నాళ్ళూ ఆగాను. రేపటితో నా గడువు నీ దగ్గర కూడా అయిపోతుంది. ఇంకెవరికీ భారం కానీ...

దీవెనలతో

మీ అమ్మ

ముగింపు: నా దహన సంస్కారాలకి మాత్రం మీరుపంచుకోవద్దు. నా నగలు వాడుకోండి.

తమ తప్పు తమకి తెలిసి కూడా, కన్న తల్లిని నిర్లక్ష్యం చేసి, తమ స్వార్థంతో ఆమె జీవితాన్నే బలి తీసుకున్న సంగతి అర్థంకాగానే భోరున ఏడుస్తూ తల్లిమీద వాలిపోయాడు రామం.

తన పాపానికి నిష్కృతి లేదనుకుంటూ.

*

